ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం | 09 జూన్, 2026 | పేజీలు :08

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి: కలెక్టర్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లలో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు, అన్ లోడింగ్, వాహనాలు, ఇతర అంశాలపై పౌర సరఫరాల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సహకార శాఖ, మెప్మా, రవాణా శాఖ, తదితర శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సోమవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, హమాలీల సంఖ్య, గన్ని సంచులు, ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు మూసి వేశారు.. తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అపరెల్ పార్క్, గోదాములకు ధాన్యం తరలించేందుకు అవసరమైన వాహనాలను సమకూర్చాలని, కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి అయిన కేంద్రాల నుంచి హమాలీలను అన్ లోడింగ్ కు వినియోగించాలని సూచించారు. కొనుగోళ్లు తుది దశకు చేరిన కేంద్రాల నుంచి హమాలీలు, వాహనాలను ఇతర కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు, తరలింపు, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. వర్షంతో జిల్లాలో ఎక్కడైనా ధాన్యం తడిసి ఉంటే వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# బడిబాట గీతం ఆవిష్కరణ

## విద్యా వెలుగుల వైపు మరో ముందడుగు



**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** ప్రతి చిన్నారి బడి బాట పట్టాలని ప్రతి గ్రామం విద్యా వికాసానికి నిలయంగా మారాలనే సంకల్పంతో రూపొందించ బడిబాట ప్రచార గీతాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆవిష్కరించారు. జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డా.అశ్విని తనాజీ వాకడే, జిల్లా విద్యాధికారి ఎన్. ప్రశాత్ రెడ్డిలతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ గీతం కేవలం ఒక పాట కాదని ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించే ఒక విద్యా ఉద్యమమని అన్నారు. ప్రతి బాలబాలికలను బడిలో చేర్పించి నాణ్యమైన విద్య అందించాలనే సందేశాన్ని ఈ గీతం హృదయాలకు చేరవేస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక అడుగు బడి వైపు ప్రతి గ్రామం నుంచి ఒక అడుగు విద్య వైపు అనే సందేశంతో రూపొందిన ఈ గీతం జిల్లావ్యాప్తంగా బడి బాట కార్యక్రమానికి స్ఫూర్తినిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడంలో కీలకపాత్ర పోశిస్తుందని వివరించారు. విద్యే శక్తి, విద్యే భవిష్యత్ బడి బాటే ఆ భవిష్యత్తుకు బంగారు బాట అనే సందేశంతో జిల్లాలోని తల్లిదండ్రులు, ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి తమ పిల్లల ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేయాలని ప్రతి బిడ్డ బడిలోకి ప్రతి కుటుంబం అభివృద్ధి వైపు నినాదంతో విద్యాశాఖ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా అశోక్ రెడ్డి, శ్రీనివాస్ వ్యవహరించారు. ఒద్యారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన పదవీ విరమణ పొందిన మాజీ మండల విద్యాధికారి ఎనుగు ప్రభాకర్ రావు, కె.బి.శర్మ రచయత వెంకటేశ్వర్లు కృషితో ఈ గీతం రూపొందించబడింది.

## అర్జీలు సకాలంలో
# పరిష్కరించాలి: కలెక్టర్



**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల:**ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 154 వచ్చాయి.

**సద్వినియోగం చేసుకోవాలి**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

## డిఇఓ కార్యాలయంలో
# ఆర్‌టిఐ చట్టం ద్వారా రికార్డుల తనిఖీ

### బయటపడుతున్న అనుమానాస్పద అంశాలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) ద్వారా పొందిన హక్కును వినియోగించుకొని సామాజిక కార్యకర్త పెద్దపల్లి జిల్లా డీఈఓ కార్యాలయంలో జిల్లాలోని, ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన పలు కీలక రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బూరుగు వంశీకృష్ణ, సార్ల ఉదయ్,ఎండి. నిజాం మాట్లాడుతూ జిల్లాలోని పలు పాఠశాలల అనుమతులు, గుర్తింపులు, నిర్వహణ విధానాలు,నిబంధనల అమలు తదితర అంశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల అనుమతులు, భవన భద్రతా ధృవపత్రాలు, శానిటేషన్ సర్టిఫికెట్లు, ఫైర్ సేఫ్టీ అనుమతులు, ఉపాధ్యాయుల అర్హతలు, విద్యార్థుల నమోదు వివరాలు వంటి అంశాలలో అనేక సందేహాలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. కొన్ని పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయా? సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారా? లేదా అనే విషయాలపై పూర్తి సమాచారం సేకరిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన విద్యా రంగంలో ఎలాంటి అక్రమాలు, అవకతవకలు, నిర్లక్ష్యం జరిగినా వాటిని ప్రజల ముందుకు తీసుకువచ్చి బాధ్యులపై చర్యలు తీసుకునేలా పోరాడతామని హెచ్చరించారు. జిల్లాలోని ప్రతి పాఠశాల చట్టబద్ధంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనిచేయాల్సిందేనని, విద్యా రంగంలో పారదర్శకత మరియు జవాబుదారీతనం కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బూరుగు వంశీకృష్ణ, సార్ల ఉదయ్, ఎండి. నిజాం పాల్గొన్నారు.

**ఆర్‌టిఐ ఆక్ట్ చట్టం గురించి ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి :** సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ ఆక్ట్ ) ప్రతి పౌరునికి ప్రభుత్వ కార్యాలయాల నుండి సమాచారాన్ని పొందే హక్కును కల్పించే శక్తివంతమైన చట్టమని సామాజిక కార్యకర్త బూరుగు వంశీకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు సమాచార హక్కు చట్టం ఒక ముఖ్యమైన సాధనమని ఆయన అన్నారు. ప్రజలు తమ హక్కులను తెలుసుకొని అవసరమైన సమాచారాన్ని ఆర్టీఐ ద్వారా పొందాలని సూచించారు. ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టంపై అవగాహన పెంచుకొని ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా పాల్గొనాలని బూరుగు వంశీకృష్ణ కోరారు.



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణం నల్ల పోచమ్మ వాడకు చెందిన ఎం.డి.శాబాన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసు కోగా ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ తెలిపారు.గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన బి.శంకర్ తనకు దివ్యాంగుల ఫోటోలు వీల్ చైర్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డి.ఆర్.డి.ఓ కుశ రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.అంతర్గాం మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన రవికుమార్ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న వాచ్మెన్ పోస్ట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కి రాస్తూ పరిశీలించి సమస్య పరిష్కరించాలని అన్నారు.ప్రజా వాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికా రులు,తదితరులు పాల్గొన్నారు.

## నక్ష సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల: నక్ష నేషనల్ జియో స్పాషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబిటేషన్స్) సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయా లని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. నక్ష సర్వే పురోగతి తదితర అంశా లపై వివిధ జిల్లాల కలెక్టర్లతో సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమా వేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఆయా జిల్లాల కలెక్ట ర్లతో సీఎస్ మాట్లాడి.. సర్వే ఎక్కడి వరకు పూర్తి చేశారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లా డుతూ.. కేంద్ర సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వ ర్యంలో నక్ష కింద దేశంలోని 150 అర్బన్ లోకల్ బాడీస్ ను ఎంపిక చేశారని వెల్లడించారు. రాష్ట్రం లోని 10 మున్సిపాలిటీలు ఎంపిక చేశారని తెలి పారు. జూలై నెలాఖారులోగా మొత్తం సర్వే ప్రక్రియ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశం కోసం దరఖాస్తు 10 వరకు పొడిగింపు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : 2026–27 విద్యా సంవత్సరానికి గాను పెద్దపల్లి జిల్లాలోని బెస్ట్ అవై లబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్) 5వ తరగతుల్లో ప్రవేశం కొరకు దరఖాస్తు గడువు జూన్ 10 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు 5వ తరగతి (రెసిడెన్షియల్) లో కేటాయిం చిన 73 సీట్లకు తగినన్ని దరఖాస్తులు రానందున ఇంకొ 20 సీట్లకు దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని ఆయన తెలిపారు.కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,50,000/ లోపు, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2,00,000/ లోపు ఉండాలని, ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే ప్రవేశానికి అర్హత ఉంటుందని తెలిపారు.ఆసక్తి గల వారు దరఖాస్తు ఫారాలను జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్ లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం నుండి పొందవచ్చును. పూర్తి చేసిన దరఖాస్తులను తగిన ధ్రువీకరణ పత్రాలతో (కులం, ఆదాయం, పుట్టిన తేదీ, ఆధార్ కార్డు మొదలైనవి) జతపరిచి జూన్ 10వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు అదే కార్యాలయంలో సమర్పించాలని సూచిం చారు.ఇతర వివరాల కొరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో లేదా ఫోన్ నెంబర్లు 9014327045, 9989354155 నందు సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకట నలో పేర్కొన్నారు.

## 'బేటీ బచావో – బేటీ పడావో' వార్షిక ప్రణాళికపై సమీక్ష సమావేశం



ప్రజాపక్షం/కరీంనగర్: మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి సరస్వతి ఆధ్వర్యంలో బేటీ బచావో – బేటీ పడావో పథకం 2026–27 సంవత్సరానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అడిషనల్ కలె క్టర్, బేటీ బచావో – బేటీ పడావో నోడల్ అధికారి అశ్విని తనాజీ వాకడే అధ్యక్షత వహించారు. బాలికల సంక్షేమం మరియు విద్య కోసం పథకం నిధులను ఎలా వినియోగించాలనే విషయంపై చర్చించారు. అలాగే వచ్చే సంవత్సరంలో చేపట్టాల్సిన కార్యక్రమా లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాల పురోగతిని సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న అంగన్వాడీ భవనాలు, మరుగుదొడ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారు లకు సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ వాటికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల నమోదు సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. మిషన్ వాత్సల్య పథకం కింద గ్రామాల్లో ఉన్న అర్ఫాన్ మరియు సెమీ అర్ఫాన్ పిల్లలను గుర్తించి వారికి అవసరమైన సహాయం అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, సీడీపీవోలు, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని కలెక్టర్‌కు వినతి



ప్రజాపక్షం /జమ్మికుంట : జమ్మికుం టలోని మాస్టర్స్ స్వామి వివేకానంద పాఠశాలలో చోటుచేసుకున్న ఘటనలు, అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని, 2026–27 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద సీట్ల కేటాయిం పును నిలిపివేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగ రాజు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. పాఠశాలలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా సుమారు 100 మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ, ప్రభుత్వం కల్పించా ల్సిన పుస్తకాలు, బ్యాగులు తదితర సౌకర్యాలు అందిం చకుండా వారి తల్లిదండ్రుల నుంచే డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గత ఏడాది నవం బర్ 4 పాఠశాల హాస్టల్ లో ఉంటున్న ఇద్దరు 9వ తర గతి విద్యార్థులు యాజమాన్య వేధింపుల కారణంగా పురుగుల మందు తాగి ఆత్మహత్యాయ త్యానికి పాల్పడిన ఘటనపై సామాజిక సంక్షేమ, బాలల సంక్షేమ శాఖ అధికా రులు విచారణ నిర్వహించినట్లు తెలి పారు. అదేవిధంగా ప్రస్తుత విద్యా సంవ త్సరంలో ఒక బాలికపై పాఠశాల యాజమాన్యానికి చెందిన వ్యక్తులు లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన విష యాన్ని కూడా ఫిర్యాదులో ప్రస్తావించారు. ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు, ఘటనలు వెలుగులోకి వచ్చిన ప్పటికీ సంబంధిత శాఖలు కఠిన చర్యలు తీసుకోలేదని నాగరాజు ఆరోపించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వెంటనే విచారణ చేపట్టి పాఠశాలపై తగిన చర్యలు తీసుకోవాలని బెస్ట్ అవైల బుల్ స్కీమ్ కింద కొత్త సీట్ల కేటాయింపును నిలిపివే యాలని కలెక్టర్ ను కోరారు.

## 'బన్సల్ క్లాసెస్ జూనియర్ కాలేజీ కాదు'

### ఇందులో ఎవ్వరు జాయిన్ కావద్దు

### జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

ప్రజాపక్షం/కరీంనగర్: కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న బన్సల్ క్లాసెస్ అనేది ఇంటర్ కాలేజీ కాదని, ఇది కేవలం కోచింగ్ సెంటర్ మాత్రమేనని ఇందులో ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ ల కోసం విద్యార్థులు ఎవరు జాయిన్ కావద్దని జిల్లా ఇంటర్మీడి యట్ అధికారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బన్సల్ క్లాసెస్ తో పాటు జిల్లా కేంద్రంలోని ఆకాశ్, గ్రావిటీ, ర్యాంక్‌ఫోర్డ్ అనేవి సైతం అకాడమీలు (కో చింగ్) మాత్రమేనని ఇవి ఇంటర్ కాలేజీలు కావని, అకాడమీలు వేరు ఇంటర్ కాలేజీలు వేరని విద్యా ర్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని తెలి పారు. ఇంటర్మీడియట్ బోర్డ్ అకాడమీలకు, కోచింగ్ సెంటర్లకు గుర్తింపు ఇవ్వదని, కేవలం ప్రైవేట్ జూని యర్ కాలేజీలకు మాత్రమే అనుబంధ గుర్తింపునిస్తుం దని పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతి పొందిన ఇంట ర్మీడియట్ జూనియర్ కళాశాలల్లో మాత్రమే విద్యార్థు లను చేర్పించాలని, ప్రతి అనుమతి పొందిన ఇంటర్మీ డియట్ జూనియర్ కళాశాలకు ప్రత్యేక భవనం ఉండా లని,ప్రతి కాలేజీకి 35 తో ప్రారంభమయ్యే 5 అంకెల ఒక ప్రత్యేక కళాశాల కోడ్ ఉంటుందన్నారు. కళాశాల కోడ్, పేరు మరియు అనుమతి పొందిన అడ్రస్ తో కళాశాల ముందు బోర్డు ఏర్పాటు చేయాలని, విద్యా ర్థులు, తల్లిదండ్రులు పూర్తిగా పరిశీలించి, ఆలోచించి, సరైన నిర్ణయం తీసుకోవాలని, తప్పుడు ప్రచారాలు, మాయమాటలు నమ్మవద్దని తెలిపారు.

## అవమానంతో వ్యక్తి ఆత్మహత్య



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడివిశ్రీరాంపూర్ గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బండి రాజు అనే వ్యక్తి అవమాన భారం తట్టు కోలేక ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.తన మృతికి కారణం అదే గ్రామానికి చెందిన మండల రవీందర్ అంటూ రాజు ఆత్మ హత్య చేసుకోవడంతో స్థానికంగా కలకలం రేగింది.రవీందరే తమ వాడి మృతికి కారణమంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన మృతుడి బంధువులు,అతని ఇంటి ముందే శవంతో భారీ నిరసనకు దిగారు. అసలు ఏం జరిగిందంటే..? స్థానికులు మృతుడి బంధువుల కథనం ప్రకారం..మండల రవీందర్, మృతుడు రాజు భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఆమెను ఆసిఫాబాద్‌లో ఉంచి రహస్యంగా కాపురం పెడుతున్నాడు.ఈ విషయం రాజుకు తెలియడంతో ఆయన తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు.దీనిపై రాజు గతంలో పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ.. రవీందర్ అధి కార పార్టీ నాయకుడు కావడంతో, పోలీసులపై రాజకీయ ఒత్తిడి తెచ్చి తనపై ఎలాంటి కేసు నమోదు కాకుండా అడ్డుకున్నాడని బంధువులు ఆరోపిస్తున్నారు.

**మారని ప్రవర్తన..అవహేళన చేయడంతోనే దారుణం :** ఈ విష యమై 10 రోజుల క్రితం రాజు బంధువులు రవీందర్‌ను నిలదీసి చితకబాదారు. అయినప్పటికీ రవీందర్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. సెక్యూరిటీ లేదా సామాజిక అండ చూసు కుని..ఎదురు రాజునే సమాజంలో అవహేళన చేస్తూ, మానసి కంగా కించపరచడం ప్రారంభించాడు. దీంతో తీవ్ర ఆవేదనకు,అవ మానానికి గురైన రాజు,సోమవారం రోజున ఉరివేసుకుని బలవన్మ రణానికి పాల్పడ్డాడు.

**న్యాయం కోసం మృతదేహంతో బైఠాయింపు :** రాజు ఆత్మహ త్యకు కారకుడైన మండల రవీందర్‌పై తక్షణమే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు డిమాండ్ చేస్తున్నారు.బాధితుడి కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు కదిలేది లేదంటూ రవీందర్ ఇంటి ముందు మృతదే హాన్ని ఉంచి బైఠాయించారు. ఈ ఘటనతో అడివిశ్రీరాంపూర్ గ్రామంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ప్రజాపక్షం/ముత్తారం : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ముత్తారం మండలం లోని జిల్లెల్లపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ గద్దం రాజేశం అధ్య క్షతన గ్రామ పంచాయతీ ఆవరణంలో కరీంనగర్ కు చెందిన స్వనైజ్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చడం జరిగింది.కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు ప్రజల సమస్యలు తొరగానే పరిష్కారం లక్ష్యంగా పని చేద్దామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం సహకా రాలతో స్వనైజ్ హాస్పటల్ కరీంనగర్ ఉచిత క్యాంపు ఏర్పడడం జరి గింది.ఈ సందర్భంగా సర్పంచ్‌ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తారం మండలం ఎంపీడీవో సురేష్,సన్ రైస్ హాస్పిటల్ రమణా, ఏఎన్ఎం దుర్గాకి విద్యుత్తు శాఖ లైన్మెన్ కి ఇంచార్జి కార్య దర్శి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులను స్వీక రించారు. ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరి ష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయాలని సూచించారు. ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధి తుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదే శించారు. ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, విన తులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీ లించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడా లన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు.

# ప్రజావాణి బాధితులకు కలెక్టర్ భరోసా

**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం కరీంనగర్ జిల్లాలో వినూత్నంగా కొనసాగుతోంది. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ప్రత్యేకంగా వృద్ధులు, దివ్యాంగుల వద్దకే వెళ్లి వారి అర్జీలను స్వీకరించిన కలెక్టర్, సంబంధిత అధికారులను సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి అర్జీని జాగ్రత్తగా పరిశీలించి, సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు సూచించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులు, దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పేర్కొన్నారు. వివిధ శాఖల్లో ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 144 దరఖాస్తులు అందాయి. జిల్లాలో 4, 6, 8, 10వ తేదీల్లో జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా గ్రామ సభలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు



కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతిరావుతో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామివారికి ఎంతో ప్రీతిపాత్రమైన సోమవారం కావడం, మరోవైపు వేసవి సెలవులు ముగుస్తుండటంతో ఉదయం నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే రుద్రాభిషేకం, అన్నపూజలు, నిత్య కళ్యాణం, చండీ హోమం, సత్యనారాయణ వ్రతం, మహాలింగార్చన వంటి వివిధ రకాల ప్రత్యేక పూజలు, మొక్కులు తీర్చుకున్నారు.

**వర్షాల నేపథ్యంలో ఈవో ప్రత్యేక చర్యలు – క్షేత్రస్థాయి పరిశీలన**

గత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయ ఈవో రమాదేవి స్వయంగా రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు.ఈవో పర్యవేక్షించిన ఆలయ పరిసరాల్లో ఎక్కడికక్కడ నీరు నిలిచిపోకుండా తక్షణమే క్లీన్ చేయించారు. దోమలు, ఈగలు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్, ఫినాయిల్ చల్లించి, ఆలయ ప్రాంగణాన్ని పూర్తిగా నీటితో కడిగించారు. కోడె మొక్కుల లైన్లు, ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శన క్యూలైన్లను స్వయంగా పరిశీలించి భక్తులకు ఇబ్బంది లేకుండా చూశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో ఈవో రమాదేవి వెంట డిఇఓ భాస్కర్ శర్మ, ఇతర ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేత్ బచావో భూమి సంరక్షణపై అవగాహన

**ప్రజాపక్షం/కొత్తపల్లి :** కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 నుంచి జూన్ 30 వరకు దేశ వ్యాప్తంగా చేపట్టిన కేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో హైదరాబాద్ ఆదర్శ ఎఫ్పిఓలో నార్మ్ శాస్త్రవేత్తలు జమ్మికుంట కెవికే శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. జమ్మికుంట శాస్త్రవేత్త ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధిక యూరియా వాడడం వల్ల కలిగే నష్టాలను గురించి వివరించారు. పంట అవశేషాలు కాల్చవద్దని సూచించాచు. దానికి బదులుగా వేస్ట్ డీకంపోజర్ వాడి పంట అవశేషాలు కలియదున్ని సేంద్రియ కర్బనాన్ని పెంపొందించి నేలను సంరక్షించుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహించే 8 సన్నపు వరి వంగడాలను పండించే యాజమాన్యాలు చర్యలను చేపట్టే జాగ్రత్తలను తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ సోనా అంటే ఆర్ఎన్ఆర్ 15048 వంగడాన్ని వేయదలచిన రేతులు జూలై 15 తర్వాతే నారు పోసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.సంతోష్ కుమార్, ఎఫ్పిఓ చైర్మన్ న్యాలకొండ శంకరయ్య, ఎఈఓ ఫజిల్, ఎఫ్పిఓ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధే లక్ష్యం

**ప్రజాపక్షం / జమ్మికుంట:** జమ్మికుంట పట్టణ అభివృద్ధే లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, కమీషనర్ మల్లిఖార్జున స్వామి లు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. శనివారం 5,7,17,18,22,25,27,30 వార్డులలో నిర్వహించిన వార్డు సభల్లో వారు పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డుల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే జల్ సంచయ్‌జల్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిలో రైన్‌వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. వార్డుల్లో డ్రైన్ల పూడికతీత, శుభ్రపరిచే పనులు, రుతు పవనాల సన్నద్ధత, తాగునీటి సరఫరా నిర్వహణ, నీటి నిల్వల



నివారణ, పారిశుద్ధ్య చర్యలు, రోడ్ల మరమ్మత్తులు, వీధి దీపాల ఏర్పాటు నిర్వహణ, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైన అభివృద్ధి, పారిశుద్దయ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, శ్రీనివాస్, ఐ.రమేశ్‌తోపాటు కౌన్సిలర్లు యాట్ల సునీత అశోక్, ఫిరోజ్, బత్తు లక్ష్మ ణ్, కుతాడి తిరుపతి, శీలం శ్రీనివాస్,చందా రాజు, వార్డు అధికారులు పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## 11న రైతు సమ్మేళనం

**ప్రజాపక్షం/జమ్మికుంట:** రైతాంగానికి మేలు చేసే ప్రకృతి వ్యవసాయం కోసం బిజేపి కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 11న జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో తలపెట్టిన రైతు సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బిజేపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జమ్మికుంటలో స్థానిక బిజేపి నేతలతో రైతు సమ్మేళన ప్రోగ్రాంకు సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రసాయన ఎరువులు, పురుగుల మందుల వాడకాన్ని తగ్గించి పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పార్టీ ఆధ్వర్యంలో సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భూసారాన్ని కాపాడుకుంటూ ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడంలో ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో బిజేపి కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో సమ్మేళన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయని తెలిపారు. జమ్మికుంటలో



జరిగే రైతు సమ్మేళన కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని రైతులు, వ్యవసాయ అనుబంధ రంగాలు, బిజేపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మండల అధ్యక్షులు రమేశ్ యాదవ్, ఇల్లందకుంట మండల అధ్యక్షులు వెంకటరమణ రెడ్డి, హుజురాబాద్ పట్టణ, మండల అధ్యక్షుడు తూర్పాటి రాజు, కొండల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, ఓజ్జా శ్రీనివాస్, పుప్పాల రఘు, ఆకుల రాజేందర కైలసకొటి గణేశ్, ప్రశాంత్,ఆడువాల శ్రీధర్, కౌన్సిలర్లు కొలకాని రాజకుమారి, తూర్పాటి చందన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా సామాజిక పరివర్తన సదస్సు

**ప్రజాపక్షం/జమ్మికుంటః** బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా సామాజిక పరివర్తన సదస్సు నిర్వహిస్తున్నామని బిఎస్పీ సీనియర్ నాయకులు దొడ్డి సమ్మయ్య అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, హుజురాబాద్, కమలాపూర్ మండలాలలో సెక్టార్, బూత్ కమిటీల నాయకులతో స్థానిక వినాయక గార్డెన్‌లో క్యాడర్ క్యాంపు శిక్షణ తరగతులను నిర్వహించారు. హుజురాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు మంద సమ్మయ్య అధ్యక్షతన చేపట్టిన ఈ కార్యక్రమంలో ముందుగా మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దొడ్డి సమ్మయ్య మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ బలోపేతం కోసం నాయకులకు దిశానిర్దేశం చేశారు. బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బూత్ కమిటీ లెవల్ లో సమర్ధవంతంగా పనిచేయాలని 10 శాతం ఉన్న అగ్ర కుల ఆధిపత్య నాయకులకు ఓట్లేసి అధికారాన్ని అటగట్టడం మన దౌర్భాగ్యమని అన్నారు. 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అగ్ర కుల పేదలందరూ బహుజన రాజ్యా



ధికారమే లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ బలమైన రాజకీయ శక్తిగా తయారు చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో మహనీయుల ఆశయ సాధనకై పని చేసే ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ అసెంబ్లీ ఇంచార్జిలు వేల్పుల మల్లేశం, డా.అంబాల ప్రభాకర్, ఎమ్మెల్యే, ఎంపి కంటెస్టెంట్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య, సీనియర్ నాయకులు ఈదునూరి రమేశ అసెంబ్లీ నాయకులు పెరిక శ్రీనివాస్, మారముల్ల సదయ్య, రాచపల్లి రమేశ్, గరిగ చంద్రయ్య, సెక్టార్ కమిటీ, బూత్ కమిటీ నాయకులు, బహుజన నాయకులు, మేధావులు పాల్గొన్నారు.

## పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలి

**ప్రజాపక్షం/జమ్మికుంట :** ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పేద ప్రజలపై కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాన్ని మోపుతుందని వెంటనే పెరిగిన నిత్యావసర వస్తువులతోపాటు గ్యాస్, పెట్రోల్ , డీజీల్ ధరలను తగ్గించాలని జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్యాస్ సిలిండర్ పై రూ.29 పెంచి పేద, మధ్య తరగతి ప్రజలపై తీరని భారాన్ని మోపిందని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోంటున్న తరుణంలో మళ్లీ గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడంతో అదనపు భారం పడుతుందని పేర్కొన్నారు. కార్మికులు, రైతులు తదితర సాధారణ కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపటడామని హెచ్చరించారు.

## నగరపాలక సంస్థలో ప్రజావాణి

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** కరీంనగర్ నగర ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు గాను నగరపాలక సంస్థలోని కళాభారతి వేదికగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించామని నగర పాలక సంస్థ కమీషనర్ సువర్తా తెలిపారు. నగరంలోని పలు డివిజన్‌లకు చెందిన ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించామని ప్రజావాణికి పలు సెక్షన్‌లకు సంబంధించి మొత్తం 19 దరఖాస్తులు రాగా ఇందులో ఇంజనీరింగ్ 3, టౌన్ ప్లానింగ్ 9, రెవెన్యూ 1, పెన్షన్ 2, పారిశుద్ధ్యం 4 చొప్పన రావడం జరిగిందని పేర్కొన్నారు. అనాథరైజ్డ్ భవన నిర్మాణాలు, రోడ్లు, మురుగు నీరు, పెన్షన్లు, హౌజ్ నెంబర్ తదితర సమస్యలపై ధరఖాస్తులు కూడా స్వీకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టేంట్ కమీషనర్ రాజమనోహర్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ వేణు, వెటర్నరీ అధికారి దుర్గాప్రసాద్ రెడ్డి, సూపరింటెండెంట్ సునీల్, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పురుగుల మందు డబ్బాతో పోలీస్‌స్టేషన్‌లో హంగామా

**ప్రజాపక్షం/మానకొండూర్ :** పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్ది గ్రామంలో అక్రమ ఇసుక తవ్వకాలు రవాణా జరుగుతున్నట్లు పత్రికల్లో ప్రచురితమైన వార్తల ఆధారంగా పోలీసులు సోమవారం విచారణ చేపట్టారు. ప్రాథమిక విచారణలో వెల్ది గ్రామానికి చెందిన తాళ్లపల్లి అనిల్ అక్రమ ఇసుక తవ్వకం, రవాణాలో ప్రమేయం ఉన్నట్లు సమాచారం లభించడంతో విచారణ నిమిత్తం ఆ వ్యక్తిని పోలీస్ స్టేషన్‌కు హాజరు కావాలని పోలీసులు చెప్పడంతో తాళ్లపల్లి అనిల్ తన కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బందితో అసభ్యకరంగా ప్రవర్తించడంతోపాటు వారిని దూషించి విధుల నిర్వహణకు ఆటంకం కలిగించి తన కుమారునిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటే పోలీస్ స్టేషన్‌లో మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని పురుగుల మందు డబ్బా పట్టుకొని తాళ్లపల్లి శ్రీనివాస్ హంగామా సృష్టించాడు. ఈ చర్యల ద్వారా పోలీసులపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నించడమే కాకుండా ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించాడు. ఈ ఘటనలపై సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు మానకొండూర్ పోలీసులు తెలిపారు. అక్రమ ఇసుక తవ్వకాలు, ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించడం, పోలీసులను బెదిరించడం, ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిగా డా.శ్రీరామ్

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:** కరీంనగర్ జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారిగా డాక్టర్ శ్రీరామ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మెదక్ జిల్లా అధికారిగా విధులు నిర్వహిస్తూ ప్రజారోగ్య రంగంలో విశేష సేవలు అందించారు. గతంలో డా.శ్రీరాం ఉమ్మడి వరంగల్ జిల్లా, మహబూబాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాలలో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారిగా పని చేశారు. ఈ సందర్భంగా డా.శ్రీరామ్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు చెందిన అధికారులు, వైద్యాధికారులు, సూపర్వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

# 24 గంటల్లో నిందితుల అరెస్ట్, దొంగిలించిన సొమ్ము స్వాధీనం



**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఎస్.ఆర్.ఆర్. పార్కింగ్ ప్రాంతంలో మహిళ మెడలోని బంగారు మంగళసూత్రాన్ని లాక్కెళ్లిన ఇద్దరు నిందితులను వేములవాడ టౌన్ పోలీసులు గంటల వ్యవధిలోనే అరెస్ట్ చేసి, అపహరించిన బంగారు మంగళసూత్రంతో పాటు నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. తేది 08.06.2026 న న్యాల్కల్ గ్రామానికి చెందిన మాముళ్ల నవనీత తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం కోసం వేములవాడకు వచ్చారు. ఎస్.ఆర్.ఆర్. పార్కింగ్ ప్రాంతంలో కుటుంబ సభ్యులతో కలిసి నిద్రిస్తున్న సమయంలో తెల్లవారుజామున 04:00 గంటల నుండి 04:30 గంటల మధ్య ఇద్దరు వ్యక్తులు ఆమె మెడలోని బంగారు మంగళసూత్రాన్ని లాక్కునేందుకు ప్రయత్నించారు. బాధితురాలు ప్రతిఘటించగా, నిందితులు ఆమె మెడను పట్టుకొని నోటిని చేతులతో మూసివేసి ఊపిరి ఆడకుండా చేసి, మంగళసూత్రాన్ని బలవంతంగా లాక్కొని ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.వీర ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. ఇద్దరు అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా, వారు నేరాన్ని అంగీకరించారు.

**అరెస్టు చేయబడిన నిందితులు:**

1. అకమ్మ అశోక్, వయస్సు 29 సంవత్సరాలు, పెద్ద గుండవెల్లి గ్రామం, దుబ్బాక మండలం, సిద్ధిపేట జిల్లా.
2. పంజా చందు, వయస్సు 31 సంవత్సరాలు, పెద్ద గుండవెల్లి గ్రామం, దుబ్బాక మండలం, సిద్ధిపేట జిల్లా.

విచారణలో నిందితులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఆస్తి సంబంధిత నేరాలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. నేరానికి ముందు సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పార్క్ చేసిన హీరో హోండా స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్‌ను దొంగిలించి, అదే వాహనంపై వేములవాడకు వచ్చి ఈ చోరీకి పాల్పడినట్లు తెలిపారు.

**నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న ఆస్తి:**

* సుమారు 20.120 గ్రాముల బంగారు మంగళ సూత్రం.
* హీరో హోండా స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ (ఎపి 28 బిపి 3153).

నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచడం జరుగుతుందని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలిపారు. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి, నిందితులను అరెస్ట్ చేసి, చోరీకి గురైన ఆస్తిని స్వాధీనం చేసుకోవడంలో కృషి చేసిన ఎస్ఐ రాంమోహన్, పీసీలు గోపాల్, పంతులు, బ్లూ కోల్ట్ పీసీ సంపత్ లను ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి.వీర ప్రసాద్ అభినందించి, వారి సేవలను ప్రశంసించారు. వేములవాడకు వచ్చే భక్తులు తమ విలువైన నగలు, వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## రాజకీయ లబ్ధికోసం అపోహలు సృష్టించవద్దు

**ప్రజాపక్షం/ధర్మపురి:** ధర్మపురి మండలం తిమ్మాపూర్ మద్దునూర్ గ్రామాల మధ్యలోని సర్వే నం 266 స్థలంలో ప్రభుత్వ జీవోను అనుసరించి ఏర్పాటు చేయనున్న ఘన పదార్థాల వ్యర్థాల నిర్వహణ స్థలాన్ని కొందరు రాజకీయ లబ్ధికోసం వాడుకుంటూ ప్రజలను రెచ్చగొట్టే చర్యలు చేపట్టడం సరికాదని జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనబట్ల దినేష్,ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి లు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో స్థలాభావంతో మండలంలోని తిమ్మాపూర్ గ్రామ శివారులోని సర్వే నం 266లో ప్రభుత్వం ఉత్తర్వులను అనుసరించి ఏర్పాటు చేసున్న డంపింగ్ యార్డును కొందరు కుట్రపూరితంగా గ్రామస్థులను రెచ్చగట్టి రాజకీయ లబ్ధికి ప్రయత్నించడం దారుణమని వారు తెలిపారు. నిజానికి 2021లో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సదరు స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు.అది డంపింగ్ యార్డు అని కాకుండా తడి పొడి చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరుచేసే నిర్వాహణ యూనిట్ గా చూడాలని అన్నారు. తిమ్మాపూర్ గ్రామానికి, జనావాసాలకు ఎంతో దూరంలో ఏర్పాటు చేస్తున్న ఈ యార్డుతో గ్రామస్థులకు ఎలాంటి నష్టం,ఇబ్బందులు ఉండవని కొందరు తప్పుదోవ పట్టించేందుకు మాత్రమే దీన్ని రాజకీయం చేస్తున్నారని వారు విమర్శించారు.పైగా ఏర్పాటు చేసే డంపు యార్డులో స్థానికులకు ఉద్యోగావకాశాలు వుంటాయని తెలిపారు. ధర్మపురి పట్టణంలోని 5 వేల కుటుంబాలు,క్షేత్రానికి వచ్చే భక్తులతో పేరుకుపోతున్న చెత్తాచెదారంతో ఇబ్బందుల దృష్ట్యా తిమ్మాపూర్ శివారులో ఏర్పాటు చేస్తున్న ఈ హెచ్చిపి లో తడి పొడి చెత్త వేరుచేయడం ద్వారా విద్యుత్తు,బయోగ్యాస్,సేంద్రీయ ఎరువులు ఉత్పత్తికి అవకాశం ఉంటుందని దినేష్,నాగలక్ష్మి లు వివరించారు.సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి ప్రాంతాన్ని సమస్య రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్న సందర్భంగాలో దయచేసి ప్రజల్లో లేని పోని అపోహాలు సృష్టించి అభివృద్ధి ని అడ్డుకోవద్దని వారు విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, వేముల రాజేష్,దేవస్థానం పాలక మండలి మాజీ చైర్మన్ జక్కు రవీందర్, కౌన్సిలర్లు సంగి ఆనంద్,చీపిరిశెట్టి రాజేష్,వొజ్జల లక్ష్మణ్, పవన్,ప్రశాంత్,వేణుగోపాల్,నాయకులు బాలాగౌడ్,సుముఖ్,రఫియోద్దీన్,మధుకర్ భీంరాజ్,శశిధర్ పాల్గొన్నారు

## ఉత్తమ సేవలకు ఘనవీడ్కోలు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** కరీంనగర్ కోఆపరేటివ్ బ్యాంక్ మల్లాపూర్ బ్రాంచ్ లో ఫీల్డ్ ఆఫీసర్ గా ఉత్తమ సేవలు అందించి ఇబ్రహీంపట్నం మండలానికి బదిలీపై వెళ్తున్న చిలువేరి శ్రీనివాస్ కు బ్యాంకు మేనేజర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో సిబ్బంది ఖాతాదారులు సన్నిహితులు సోమవారం ఘనంగా విడ్కోలు పలికారు. మేనేజర్ ప్రవీణ్ మాట్లాడుతూ ఆరున్నర సంవత్సరాల కాలంలో తనకు వెన్నుదన్నుగా ఉంటూ బ్యాంకు లావాదేవీల్లో తనదైన శైలిలో కీలక పాత్ర పోషించి మల్లాపూర్ బ్రాంచ్ ఉమ్మడి కరీంనగర్లోని మెరుగైన సేవలందించే బ్యాంకు గా గుర్తింపు పొందడానికి ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ చేసిన సేవలు ఆమోగమని ఆయన కొనియాడారు.తన విధి నిర్వహణలో ఖాతాదారులకు సేవలు అందించినందుకు గాను ఎంతో మంది ఆధార అభిమానాలు చురగొన్నానని ప్రతి ఉద్యోగికి బదిలీ సాధారణమని అనునిత్యం తోడుండి సహకరించిన శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీనివాస్ ఉద్వేగానికి గురయ్యారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ సిబ్బంది, పలువురు ప్రజా ప్రతినిధులు ఖాతాదారులు శాలువాతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్,పిఏసిఎస్ చైర్మన్ నర్సారెడ్డి, మల్లాపూర్ సిరిపూర్,పిఏసిఎస్ సీఈవోలు పాదం భూమేష్ మామిడి రాజేశ్వర్ రెడ్డి,బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి,పిఏసిఎస్,నల్ల రాజారెడ్డి,ఖాతాదారులు పొల్తేపు గంగారెడ్డి,బద్దం శేఖర్ రెడ్డి,మిట్టపల్లి రాజేందర్ రెడ్డి,ఎలల లక్ష్మిరెడ్డి ,ఏనుగు రవీందర్ రెడ్డి,సుంకేట మహిపాల్,పుంద్రా జీవన్,లవంగ శివ,వేణు,బ్యాంక్ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

## సత్వర న్యాయం అందించేందుకే గ్రీవెన్స్ డే

### జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ :** బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని చేపట్టినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ ఆశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 16 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు.ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో పరిష్కరించగల సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువ కావాలనే లక్ష్యంతో ప్రజా సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, క్షేత్రస్థాయి పరిశీలన చేసి తక్షణ స్పందన అందిస్తున్నామని పేర్కొన్నారు.

## నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరణ



**ప్రజాపక్షం/కోరుట్ల :** కోరుట్ల మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా నేడు భాధ్యతలు స్వీకరించిన వి.రాఘవేంద్ర ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కోరుట్ల మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ కోరుట్ల మున్సిపాలిటీ అభివృద్ధికి కమిషనర్ సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల పారిశుధ్యపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కమిషనర్ వి.రాఘవేంద్ర మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రజలకు మేలు చేసేలా చూస్తానాని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పాలన ప్రగతి ప్రణాళికపై ప్రత్యేక గ్రామసభ

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మేజర్ గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో చిప్ప గణేష్ మాట్లాడుతూ వర్షాకాల సన్నద్ధత, సురక్షిత తాగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణ,జల సంరక్షణ,వనమహోత్సవం, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, వరద నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఏవీ రామకృష్ణరాజు, సర్పంచ్ బద్దం గోపి, ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్, విండో చైర్మన్ జిల్లాల పవన్, ఎం ఈ ఓ బండారి మధు,ట్రాన్స్కో ఏఈ సతీష్, హెచ్ఎం ఎం. రాజన్న, పంచాయతీ కార్యదర్శి పుల్ల రామకృష్ణ,కారోబార్ నరసయ్య,సి ఓ రుక్మాజి, వివిధ శాఖల అధికారులు,వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించాలి

**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రభుత్వఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు.రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ నాగలక్ష్మి,కౌన్సిలర్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సేవలను పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలోని వైద్యుల హాజరు, వైద్యపరికారాలు,మందుల నిల్వలు,ల్యాబులు,సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రి వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని వైద్య సేవలకు అన్ని విధాల సహకారం అందించేందుకు కట్టుబడి ఉందని నాగలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఐ.రామయ్య,కౌన్సిలర్లు సంగి ఆనంద్,చీపిరిశెట్టి రాజేష్,సంతోషిని,పవన్ కుమార్,సువర్ణ,కో ఆప్షన్ సభ్యులు ఎస్ కె షౌకత్, సుల్తానా,మమత పాల్గొన్నారు.

ఫోటో బీర్‌పూర్ 02

## బదిలీపై వెళ్లిన గ్రామ పంచాయతీ కార్యదర్శికి సన్మానం!

**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని తాళ్ల ధర్మారం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా సుదీర్ఘ కాలం సేవలందించి, బదిలీపై వెళ్తున్న ఆదిత్య రాజ్‌ను గ్రామ ప్రజలు,ప్రజాప్రతినిధులు ,అధికారులు అత్యంత ఘనంగా సన్మానించారు. గత ఏడేళ్లుగా తాళ్ల ధర్మారం గ్రామంలో నిర్విరామంగా విధులు నిర్వహిస్తూ, గ్రామాభివృద్ధికి ఆయన చేసిన విశేష సేవలను ఈ సందర్భంగా గ్రామస్థులు ఎంతో కృతజ్ఞతతో గుర్తు చేసుకున్నారు.విధుల నిర్వహణలో భాగంగా ఆదిత్య రాజ్ తాళ్ల ధర్మారం గ్రామం నుండి బదిలీపై వెళ్తుండటాన్ని జీర్ణించుకోలేక గ్రామ ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. ఒక ప్రభుత్వ అధికారి బదిలీ అవుతుంటే గ్రామమంతా తరలివచ్చి భావోద్వేగానికి గురికావడం ఆయనపై ఉన్న ప్రజాభిమానానికి అద్దం పడుతోంది. ఇలాంటి ఉత్తమ అధికారి తమ గ్రామం నుండి బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు. గత 7 సంవత్సరాలుగా గ్రామంలో కులమతాలకు, వర్గాలకు అతీతంగా, ముఖ్యంగా బలహీన వర్గాల పట్ల,పేద ప్రజల పట్ల ఆదిత్య రాజ్ ఎంతో ఆదరణతో మెలిగారని గ్రామస్థులు కొనియాడారు.పనిని దైవంగా భావిస్తూ,ఆఫీసుకు వచ్చే ప్రతి ఒక్కరి పట్ల ఎంతో మర్యాదతో,వినయంతో మెలగడం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. తాళ్ల ధర్మారం గ్రామానికి ఆయన చేసిన అద్భుత సేవలు గ్రామ చరిత్రలో నిలిచిపోతాయని, ప్రజల హృదయాల్లో ఆయన ఎప్పటికీ మర్చిపోలేని స్థానాన్ని సంపాదించుకున్నారని స్పష్టం చేశారు. ఆదిత్య రాజ్ ఏ ప్రాంతానికి వెళ్లినా, ఏ హోదాలో బాధ్యతలు చేపట్టినా తన కర్తవ్య దీక్షతో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని గ్రామ ప్రజలు అభిలాషించారు. మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని తాళ్ల ధర్మారం గ్రామ ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో,ప్రముఖులు, యువకులు,మహిళలు,వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబలి పంపిణీ

**ప్రజాపక్షం / భైంసా :** పట్టణంలోని జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ప్యాక్టరీలో మృగశిర కార్తె సందర్భంగా మోహన్‌రావు పాటిల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, రైతులు, కార్మికులు, పెద్ద ఎత్తున పాల్గొని అంబలిని స్వీకరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మెన్ మోహన్‌రావు పాటిల్ మాట్లాడుతూ, మృగశిర కార్తె రైతాంగానికి ఎంతో ముఖ్యమైన కాలమని, ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో కురిసి రైతులకు అనుకూల పరిస్థితులు నెలకొనాలని భగవంతున్ని కోరడం జరిగింది. అదే విధంగా, ప్రతి రైతు కష్టానికి తగిన ఫలితం దక్కి, అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరడం జరిగింది.

## ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇఇకి సన్మానం

**ప్రజాపక్షం / దిలావర్‌పూర్ :** మండలంలో పనిచేసిన సారంగాపూర్ మండలానికి బదిలీపై వెళ్లిన (ఆర్‌డబ్ల్యుఎస్) ఎఇఇ ముత్యం రాజశేఖర్ కంజర్ గ్రామంలో మాజీ సర్పంచ్‌లు వినోద్ కుమార్, మధుకర్ ఆధ్యర్యంలో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ లతమాట్లాడుతూ పదవీకాలం ముగిసిన తర్వాత కంజర్ గ్రామానికి ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహించడంలో రాజశేఖర్‌కు ఈ గ్రామంతో సంత్సంబంధాలు ఏర్పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఏ ప్రత్యేక అధికారి చేయనటువంటి కార్యక్రమాలు గ్రామంలో చేయడం జరిగిందని ముఖ్యంగా తాగునీటి విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ నిధులతో కాకుండా తన సొంత నిధులతో గ్రామ అభివృద్ధికి కూడా పాటు పడడం జరిగిందన్నారు. గ్రామ యువకులలో ఆటల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకుకు టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని మహిళలకు సొంత డబ్బులతో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



**ప్రజాపక్షం / వాంకిడి :** వాంకిడి మండలంలోని పాటగూడ గ్రామపంచాయతీలో ఐటిడిఎ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సోయం సంజీవ్ మాట్లాడుతూ గ్రామంలో రహదారి సౌకర్యాలను మెరుగుపర్చేందుకు ఈ రోడ్డు నిర్మాణం ఉపయోగపడుతుందని తెలిపారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తగ్గి రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, అభివృద్ధి పనుల్లో ప్రజల సహకారం ఎంతో అవసరమని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, పటేల్‌లు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ సిసిఐ భూములు, యంత్రాల విక్రయానికి సన్నాహాలు

### మండిపడుతున్న కార్మిక సంఘాలు



**ప్రజాపక్షం/మావల:** వేలాది మందికి ఉపాధి కల్పించడంతో పాటు సిమెంట్ రంగానికి ఉన్న డిమాండ్ నేపథ్యంలో మూతపడిన ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమని తిరిగి ప్రారంభించడానికి అన్ని అవకాశాలు ఉన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. పరిశ్రమ పునరుద్ధరణ కోసం జిల్లా ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు నిరంతరం ఆందోళనలు చేపడుతున్నా ప్రభుత్వాల్లో చలనం లేకుండా పోయింది. ప్రజల ఆకాంక్షలను పక్కనపెట్టి, విలువైన సీసీఐ భూములు, యంత్రాల విక్రయానికి చర్యలు ప్రారంభించారు. మూతపడిన సీసీఐలోని యంత్రాలు, ఇతర సామాగ్రి తొలగింపు పనులు ప్రారంభం కావడంతో ఈ పరిశ్రమ తిరిగి తెరుచుకునే అవకాశాలు లేనట్టేనని స్పష్టమైంది. ఆదిలాబాద్ నుండి రైలు, రోడ్డు మార్గాల సదుపాయంతో పాటు పరిశ్రమకు అవసరమైన విద్యుత్, నీరు వంటి వనరులు పుష్కలంగా ఉన్నాయి. సీసీఐని గనుక ప్రారంభిస్తే దాదాపు 6 వేల మందికి ప్రత్యేక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. గతంలో పరిశ్రమను ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వానికి, పలువురు కేంద్ర మంత్రులకు వినతిపత్రాలు అందజేసినా ఎలాంటి స్పందన రాలేదు. పరిశ్రమను పునఃప్రారంభించాలనే హామీలను పక్కనపెట్టి, వందల ఎకరాల సీసీఐ భూములను కార్పొరేట్ సంస్థలకు విక్రయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించినట్లు ప్రచారం జరుగుతోంది. మూతపడిన సీసీఐ యంత్రసామాగ్రిని స్క్రాప్ కింద వేలం వేయడానికి కేంద్ర ప్రభుత్వం గతంలోనే టెండర్లను ఆహ్వానించింది. లాభాల బాటలో నడిచే అవకాశాలున్న పరిశ్రమను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి, భూముల అమ్మకాలకు శ్రీకారం చుట్టడంపై కార్మిక సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

## వార్డు సభలతోనే సమస్యల పరిష్కారం

### మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయలింగు



**ప్రజాపక్షం / మందమర్రి :** మందమర్రి పట్టణంలోని 14, 17వ వార్డుల సంయుక్త ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక సభ సోమవారం మార్కెట్ కటిక దుకాణాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయలింగు మాట్లాడుతూ వార్డుల్లోని రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పించన్ల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు వార్డు సభలు దోహదపడతాయని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో పట్టణంలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని, సభలో వచ్చిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సభకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జిలు నెరువట్ల శ్రీనివాస్, ఎండి ఇషాక్, రాయబారపు కిరణ్, బియ్యపు రవికిరణ్, బత్తుల సతీష్, గట్ల సారంగపాణి, కనకం రాజు, విద్యాసాగర్ సాయికిరణ్, ప్రదీప్, ప్రజాప్రతినిధులు, ఆర్‌పీలు, వార్డు అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అదిల్‌పేట గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభ



**ప్రజాపక్షం / మందమర్రి :** మందమర్రి మండలంలోని అదిల్‌పేట గ్రామపంచాయతీలో సోమవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి రాజేశ్వర్ మాట్లాడుతూ గ్రామసభలు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు అత్యుత్తమ వేదికలని పేర్కొన్నారు. ప్రజల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, పారిశుధ్యం, తాగునీటి సౌకర్యాలు, వ్యవసాయ సంబంధిత అంశాలపై గ్రామస్థులు అధికారులతో చర్చించారు. ఈ సభకు మండల ప్రత్యేక అ ధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామస్థుల నుంచి వచ్చిన వినతులు, సమస్యలను పరిశీలించి సంబంధిత శాఖల ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారి, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, పోలీసు శాఖ ప్రతినిధులు, బూత్ లెవల్ అధికారులు, వార్డు సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన వేదికలపై మాజీ కౌన్సిలర్ల పెత్తనం



**ప్రజాపక్షం / రామకృష్ణపూర్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో అధికారిక హోదా లేని కొందరు మాజీ కౌన్సిలర్ల జోక్యంపై స్థానిక ప్రజలు, రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కారం చూపే లక్ష్యంతో ప్రభుత్వం ఈ సభలను ఏర్పాటు చేసింది. అయితే కొన్ని వార్డుల్లో కొందరు మాజీ ప్రజాప్రతినిధులు వేదికలపై కూర్చొని కార్యక్రమాలను ప్రభావితం చేస్తూ ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. గతంలో వివాదాస్పదంగా వ్యవహరించిన వీరు సభల్లో ఉండటంతో తాము ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు స్వేచ్ఛగా చెప్పుకోవడానికి స్థానికులు సంకోచిస్తున్నారు. ముఖ్యంగా కొన్ని కాలనీల్లో మాజీ మహిళా కౌన్సిలర్లు ఇప్పటికీ తామే అధికార ప్రతినిధులమనే భావనతో వ్యవహరిస్తూ అధికారుల పనితీరులో జోక్యం చేసుకుంటున్నారని సమాచారం. కాలనీవాసులను ఒత్తిడికి గురిచేస్తూ తమ మాటే చెల్లాలనేలా వ్యవహరిస్తుండటంతో ప్రజా పాలన అసలు ఉద్దేశానికే విఘాతం కలుగుతోందని సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇలాంటి అధికారిక హోదా లేని వ్యక్తుల జోక్యంపై మున్సిపల్ కమిషనర్ దృష్టి సారించాలని, కార్యక్రమాలు పారదర్శకంగా జరిగేలా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు. ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లే వాతావరణం కల్పించినప్పుడే ఈ కార్యక్రమ లక్ష్యం నెరవేరుతుందని పేర్కొంటున్నారు.

## అంబులెన్స్‌లో మహిళ ప్రసవం



**ప్రజాపక్షం/నేరడిగొండ :** మండలంలోని బొందడి గ్రామానికి చెందిన మహిళ పురిటి నొప్పులతో బాధపడుతుండగా 108కి కాల్ చేయడంతో హుటా హుటిన 108 సిబ్బంది ఈఎంటి సంతోష్, పైలట్ మహేష్, స్పందించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో అంబులెన్స్‌లోనే గర్భిణీ ప్రసవించి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని తెలిపారు. అనంతరం బాలింతను నవజాత శిశువును మెరుగైన చికిత్సకై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. ఈ సందర్భంగా 108 సిబ్బందిని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు వారి సేవలకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి: ఐటిడిఎ ఎపిఓ



**ప్రజాపక్షం/ఉట్నూర్:** ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ ఐటిడిఎ ఎపిఓ జనరల్ వసంతరావు అన్నారు. సోమవారం ఐటిడిఎ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన వివిధ సమస్యలపై ప్రజల నుండి అర్జీలు స్వీకరింకి చెందిన సెమేష్ బోర్‌వెల్ మంజూరు చేయాలని, ఇచ్చోడ మండలం దేవుళ్లతండాకు చెందిన విశాల్ ల్యాప్‌టాప్ మంజూరు కొరకు అర్జీలు అందజేశారు. ఇంద్రవెల్లి మండలం దొడందా గ్రామానికి చెందిన లక్ష్మి ఇందిరమ్మ ఇల్లు, కడెం మండలం ఇష్టంపూర్ గ్రామానికి చెందిన వెంకటి త్రీఫేస్ కరెంటు ఇప్పించాలని కొరారు. నార్నూర్ మండలం చిత్తగూడకు చెందిన శ్రీలత ఉపాధి కల్పించాలని దరఖాస్తు చేసుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పరిశుభ్రత కోసం చర్యలు తీసుకోవాలి : డిపిఓ



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండలంలోని 7 గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర ఆదేశాల ప్రకారం ప్రత్యేక గ్రామసభలు ఆరు గ్రామాలు పల్లికొండ, సికింద్రాపూర్, ముచ్కూర్, దేవన్‌పల్లి, రూప్లతండా, తాళ్లపల్లి గ్రామాల్లో నిర్వహించారు. పల్లికొండలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు హాజరైన డీపీఓ శ్రీనివాసరావు, ఎంపీడీఓ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏడు అంశాలపై ప్రత్యేక గ్రామసభలు నిర్వహించామని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాల సన్నద్ధతలో భాగంగా ప్రతి కుటుంబం వారి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా గ్రామపంచాయతీ గ్రామంలో పిచ్చి మొక్కలు తొలగింపు మురికి కాలువ శుభ్రత సరిపడా బ్లీచింగ్ పౌడర్ యాంటీ లార్వా స్ప్రే చేస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యవంతులను చేయటం తెలిపారు. అలాగే సురక్షిత తాగునీరు అందించేలా గ్రామపంచాయతీలు చర్య తీసుకోవాలి. ఇంటిలో తడి, పొడి చెత్త వేరు చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్‌కు అందించాలని రోడ్డుపై గానీ మురికి కాలువల్లో గానీ చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అదేవిధంగా ప్రతి ఇంటికి జల సంరక్షణ మన సంరక్షణ అనుకుని ఇంకుడు గుంత నిర్మించుకునేలా గ్రామంలో సామూహిక ఇంకుడు గుంతలు నిర్మించుకోవడానికి తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మహిళ సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# ఇంటి పెద్ద మరణిస్తే రూ.20 వేలు



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** నేషనల్ బెనిఫిట్ స్కీం కింద మండలంలోని పల్లె (హరిపూర్) గ్రామంలో ముగ్గురు లబ్ధిదారులు జోరిగె మౌనిక, మగ్గిడి గోదావరి, ఎవుర్ల పోసానిలకి రూ.20 వేల చొప్పున ఎన్ఎఫ్‌బిఎస్ ప్రొసీడింగ్ కాపీలను నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి సమక్షంలో సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్ ఆధ్వర్యంలో సోమవారం వారి చేతుల మీదుగా గ్రామపంచాయతీ ఆవరణలో లబ్ధిదారులకు చెక్కులు అందజేశామన్నారు. ఆగిపోయిన బీడీల పింఛన్లను కూడా ఇద్దరు లబ్ధిదారులైన అర్చన, ప్రవళికలకు పోస్టల్ నెంబర్లు అందజేసి మాట్లాడారు. కుటుంబాన్ని పోషించే వారు అకస్మాత్తుగా మరణిస్తే ఆ కుటుంబానికి ఈ స్కీమ్ ఆసరాగా ఉంటుందన్నారు. ఈ పథకంతో ఆ కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సాయమందిస్తుందని, దారిద్ర్యరేఖకు దిగువున ఉండి తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు ఈ పథకానికి అర్హులన్నారు. కార్యక్రమంలో రంజిత్, రాంసన్, ధర్మయ్య, శ్రీకాంత్, శ్రీనివాస్, గంగాధర్, సాయగౌడ్, సుధాకర్, భూమేష్, కాశీరాం, రాబర్ట్ పాల్గొన్నారు.

# గ్రామసభలతోనే సమస్యల పరిష్కారం

**ప్రజాపక్షం / కేరమేరి :** కేరమేరి మండలంలోని ఇందాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన సర్పంచ్ దుర్గం భూచ్చన్న మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రతి అర్హులైన లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషిచేస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి గ్రామసభలు ఒక సమర్థవంతమైన వేదికగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు ఒకే వేదికపైకి వచ్చి ప్రజల సమస్యలను తెలుసుకోవడం అభినందనీయమని గ్రామ ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామ ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, యువజనులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఐటిఐ, ఎటిసి ప్రవేశాల గడువు పొడిగింపు

**ప్రజాపక్షం / జన్నారం :** ప్రభుత్వ ఐటీఐ–ఏటీసీ జన్నారంలో 2026–27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల గడువును జూన్ 30 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపల్ రమేష్ తెలిపారు. వెల్డర్, కోపా, డ్రస్ మేకింగ్‌తో పాటు ఆధునిక సాంకేతిక కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు పదవ తరగతి మెమో, ఆధార్, జీమెయిల్ ఐడీ, మొబైల్ నంబర్, అవసరమైన ధ్రువపత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఐటీఐ కోర్సుల్లో సీట్లను మెరిట్ ఆధారంగా కేటాయించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# సింగరేణి హైస్కూల్‌లో ప్రవేశాల సందడి

## ప్రధానోపాధ్యాయుడు జె. పురుషోత్తం



**ప్రజాపక్షం / మందమర్రి :** కల్యాణిఖనిలోని సింగరేణి కాలరీస్ ఎయిడెడ్ హై స్కూల్‌లో 2026–27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు ప్రధానోపాధ్యాయులు జె. పురుషోత్తం తెలిపారు. జూన్ 1 నుంచి జూలై 30 వరకు ప్రవేశాలు కొనసాగనున్నాయని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యాబోధనతో పాటు డిజిటల్ తరగతి గదులు, సైన్స్ ప్రయోగశాలలు, గ్రంథాలయం వంటి ఆధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో ఇద్దరు విద్యార్థులు 555 మార్కులు సాధించారని, మరో 10 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలను నమోదు చేశారని ఆయన గుర్తుచేశారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని కోరుకునే తల్లిదండ్రులు అవసరమైన ధృవపత్రాలతో పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించి ప్రవేశాలను ఖరారు చేసుకోవాలని కోరారు.

# రావుట్ల శివారు అటవీ భూములను కబ్జా కాకుండా కాపాడాలి

## కలెక్టరేట్ ఎదుట రావుట్ల గ్రామస్తుల ధర్నా

## 3 గంటల పాటు గేటు ఎదుట బైఠాయింపు

## డిఎఫ్ఒ హామీతో శాంతించిన గ్రామస్తులు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** సిరికొండ మండలం రావుట్ల శివారులోని అటవీ భూములను కబ్జా కాకుండా కాపాడాలని, అటవీ శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ధర్నా నిర్వహించిన ఘటన జిల్లా కలెక్టరేట్ వద్ద చోటు చేసుకుంది. అటవీని రక్షించాల్సిన అటవీశాఖ అధికారులు కబ్జాదారులకు అండగా నిలుస్తున్నారని గ్రామస్తులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ కార్యాలయం గేటు ఎదుట సిరికొండ మండలంలోని రావుట్ల గ్రామస్తులు దాదాపు మూడు గంటల పాటు బైఠాయించి నిరసన తెలిపారు. అటవీ భూమి కబ్జాల విషయంలో అధికారులు పట్టించుకోవట్లేదని కలెక్టర్ వచ్చి హామీనిచ్చేంత వరకు కదిలేది లేదని ఆందోళన చేపట్టారు. స్థానిక పోలీసులు ఏసీపీ, అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ వచ్చి సముదాయించిన మాట వినలేదు. మొదటగా ఏసీపీ ప్రకాష్ గ్రామస్తుల వద్దకు వచ్చి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తామని హామీనిచ్చిన గ్రామస్తులు వినిపించుకోలేదు. అనంతరం అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ గ్రామస్తుల సమస్యలు విని సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానని హామీనిచ్చారు. అయినా కలెక్టర్ వచ్చే వరకు కదిలేది లేదని బైఠాయించి కూర్చున్నారు. దాదాపు నిరసన రెండు గంటల తర్వాత డీఎఫ్ఓ సిద్ధార్థ వచ్చి అడవుల ఆక్రమణను అడ్డుకుంటానని, గ్రామస్తులకు హామీనివ్వటంతో గ్రామస్తులు ధర్నా విరమించారు. పోలీసులు అధికారులు ఎంత చెప్పినా వినని గ్రామస్తులు కలెక్టరేట్ గేటు ఎదుట నినాదాలతో హోరెత్తించారు. కలెక్టర్ రావలంటూ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అటవీ భూమిని కొందరు కబ్జాదారులు అన్యాక్రాంతం చేస్తున్నారని పలుమార్లు అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదన్నారు. అటవీ శాఖ అధికారుల అండదండలతోనే కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటివరకు అటవీశాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవటంతోనే ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అడవులను కాపాడాల్సిన బాధ్యత అటవీ అధికారులదేనని ఇప్పటికైనా కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసనలో ప్రజలు గ్రామస్తులు 100 మంది పాల్గొన్నారు.

# మోర్తాడ్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక




**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మోర్తాడ్ సర్పంచ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రసంగించారు. ఒక్క సిసి కెమెరా 100మందితో సమానం అని మోర్తాడ్ ఎస్ఐ రాము అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో మాట్లాడుతూ.. గ్రామాలలో నేరాలను నియంత్రించేందుకు తప్పకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారు కాలేజీకి వెళ్తున్నారా..? లేదా..? అన్న విషయాన్ని తప్పనిసరిగా గమనించాలని సూచించారు. యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్లు వాడాలని తెలిపారు. మోర్తాడ్ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుతం గ్రామాలలో రైతులు ఒకే రకం పంట పండిస్తున్నారని, ప్రస్తుతం ధాన్యం ఎక్కువ పండించారని, రైతులు తక్కువ నీటితో పండే పంటలు ఎక్కువ పండించాలన్నారు. అదేవిధంగా పంటలను మార్పిడి చేస్తూ పంటలను పండించాలని దీంతో పంట దిగుబడి వస్తుందన్నారు. నిజామాబాద్ జిల్లాలో పంటలు అధిక దిగుబడికి వివిధ రకాల పంటలు పండించడానికి అంకాపూర్ ను మించిన గ్రామాలు లేవని ఇక్కడి రైతులు కూడా అంకాపూర్ తో పోటీ పడుతూ వివిధ రకాల కూరగాయలు, రకరకాల పంటలు పండించి ఎక్కు వ పైకాన్ని సంపాదించాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభమైనందున ప్రజలు ఎవ్వరూ కూడా వర్షాలు పడేటప్పుడు విద్యు త్ స్తంభాలను ముట్టుకోవద్దని మోర్తాడ్ ఎలక్ట్రిసిటీ ఏఈ రమేష్ చెప్పారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ సర్పంచ్ భోగా ఆనం ద్, ఉప సర్పంచ్ సామ శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, విద్యుత్ శాఖ రమేష్, ఐకెపి సీసీలు శ్రీనివాస్, సంతో ష్, స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వీడీసీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, గ్రామస్తులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 146 ఫిర్యాదులు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 146 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు కిరణ్‌కుమార్, భుజంగరావు, డీఆర్ఓ గీత, జిల్లా పరిషత్ సీఈఓ సాయ గౌడ్, ఏసీపీ ప్రకాష్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ జిల్లా జాయింట్ సెక్రటరీగా రాజు చారి

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సమాజానికి గత రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న నస్పూర్ మండలానికి చెందిన పుప్పాల రాజు చారి అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ మంచిర్యాల జిల్లా జాయింట్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు నౌండ్ల సంతోష్ చారి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పుప్పాల రాజు చారి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వకర్మ సమాజ అభ్యున్నతి కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని, కుల బంధువులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా జాయింట్ సెక్రటరీగా పుప్పాల రాజు చారి నియామకం పట్ల విశ్వకర్మ సంఘ నాయకులు, కుల బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# నిలిచిన మిషన్ భగీరథ నీటి సరఫరా



**ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట్ మండలంలోని పోతేపల్లి గ్రామంలో గత రెండు వారాలుగా మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి కోసం గ్రామస్థులు ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. నీరు సరఫరా కాకపోవడంతో నిత్యావసరాలకు కూడా నీటి కొరత ఏర్పడిందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని మండిపడుతున్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సమస్య మరింత ఇబ్బందికరంగా మారిందని గ్రామస్థులు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మిషన్ భగీరథ నీటి సరఫరాను పునరుద్ధరించి తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ మేరకు గ్రామస్థులు మండల అధికారులకు వినతిపత్రం అందజేసి తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# ఓట్లను తొలగించే ప్రక్రియలో భాగంగా ఈ సర్వే



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన ఓట్లను తొలగించే ప్రక్రియలో భాగంగా ఈ సర్వే కొనసాగుతుందని డీసీసీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నిజామాబాద్ డీసీసీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. భారత ఎన్నికల కమిషన్ ప్రత్యేక ఓటరు జాబితా సర్వే ప్రతి బూత్ పరిధిలో నిర్వహించటం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని తమ ఆధీనంలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన ఓట్లను తొలగించే ప్రక్రియలో భాగంగా ఈ స ర్వే కొనసాగుతుందని దానిని అడ్డుకోవడానికి మనకు అనుకూలమైన ఓటర్లు పోకుండా చూసుకోవడానికి మన పార్టీ తరఫున ప్రతి బూత్‌కు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించామని, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గానికి బూత్ లెవల్ ఏజెంట్లకు శిక్షణనివ్వటానికి శిక్షకులను నియమించారని, అర్బన్ నియోజకవర్గానికి కొనగల మహేష్ నియమించామన్నారు. 10న ఉదయం 11 గంటలకు అమ్మ వెంచర్‌లోని ఎస్ఆర్‌కె ఫంక్షన్ హాల్‌లో అర్బన్ బూత్ లెవల్ ఏజెంట్లకు శిక్షణనివ్వటం జరుగుతుందని, ప్రతిఒక్క యూత్ లెవల్ ఏజెంట్ తప్పనిసరిగా రావలని రామకృష్ణ అన్నారు. కార్యక్రమంలో విజయపాల్‌రెడ్డి, సయ్యద్ సలీం, శివప్రసాద్, మహ్మద్ జియా, నరేంద్రసింగ్, రమేష్, శంకర్, అర్షద్, పాషా, రాజు, స్వప్న, మీనా శర్మ, సంతోష్, రాజు, ప్రవీన్, సంతోష్, సన్నీ, సాయి, రాజ్‌గగన్, ఇమ్రాన్ ఖాన్ పాల్గొన్నారు.

# తుంగూరు కెజిబివిలో ఉద్యోగాల భర్తీ

**ప్రజా పక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలోని కెజిబివిలో ఖాళీగా ఉన్న గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారి ఎమ్. రజిత ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాలయంలో ప్రస్తుతం ఇంగ్లీష్1, ఫిజికల్ సైన్స్1, సోషల్ స్టడీస్1 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ లేదా పీజీ ఉత్తీర్ణతతో పాటు, బి.ఎడ్ మరియు టెట్ అర్హత కలిగి ఉండటం తప్పనిసరి అని స్పష్టం చేశారు. బోధనా అనుభవం ఉన్న వారికి ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.ఈ పోస్టులు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయబడుతున్నాయని, కేవలం మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆమె వివరించారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతల ధృవపత్రాల జిరాక్స్ ప్రతులతో జూన్ 12వ తేదీ సాయంత్రం 4:30 గంటల లోపు బీర్‌పూర్ మండలం లోని తుంగూర్ కేజీబీవీ పాఠశాలలో నేరుగా తమ దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇంటర్వ్యూ తేదీలు మరియు ఇతర వివరాల కోసం 80082 99004 నంబర్‌లో సంప్రదించాలని కెజిబివి పాఠశాల ప్రత్యేక అధికారి రజిత పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# పరిశుభ్రత, వర్షాకాల జాగ్రత్తలపై అవగాహన



**ప్రజాపక్షం /రాయికల్ :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణంలోని 9వ వార్డులో సోమవారం వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, 9వ వార్డు కౌన్సిలర్ బత్తిని మహేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్నందున ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూ చించారు. మురికి కాలువల్లో ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు వంటి వ్యర్థాలను వేయకుండా చెత్త బండికి అందించాలని కోరారు. కాలువల్లో చెత్త పేరుకుపోవడం వల్ల నీరు నిలిచి దోమలు వ్యాపించి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉం దని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే చుట్టుపక్కల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలని ప్ర జలకు పిలుపునిచ్చారు. 9వ వార్డులో నెలకొన్న తక్కువ వోల్టేజ్ విద్యుత్ సమస్యను విద్యుత్ శాఖ ఏఈ నవీన్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందుకు వార్డు ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. నీటి సమస్యను తగ్గించే లక్ష్యంతో కొత్తగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, మేనేజర్ వెంకటి, విద్యుత్ శాఖ ఏఈ నవీన్, వార్డు ఆఫీసర్ సుష్మ, ఆర్పీ శ్యామల, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, మహిళా సంఘాల నాయకులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# నకిలీ పట్టాలతో భూమి కబ్జా యత్నం...

ఎడపల్లిలో ముంబై వాసుల భూమిపై కన్నేసిన కౌలుదారుడు

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎంఎస్‌సి ఫోరం ప్రతినిధుల డిమాండ్



**ప్రజాపక్షం/ఎడపల్లి:** కౌలుకు ఇచ్చిన కోట్ల రూపాయల విలువైన భూమిని తమ పేరు మీదికి మార్చుకునేందుకు నకిలీ పత్రాలు సృష్టించిన నిందితుడిని, అతనికి సహకరించిన అధికారులను కఠినంగా శిక్షించాలని ఎంఎస్‌సి ఫోరానికి చెందిన అంకుష్, ఏఆర్‌పి క్యాంప్‌నకు చెందిన సూర్యకాంత్‌లు డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రం శివారులోని సాటాపూర్ గేటు వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎడపల్లి మండల కేంద్రం శివారులో ముంబైకి చెందిన భగవతి కర్ణ, కృష్ణమూర్తి అనే వ్యక్తులకు సర్వే నంబర్ 597, 598, 599లలో 17ఎకరాల 12గుంటల భూమి ఉంది. ఈ భూమికి ఎమ్మెస్సీ ఫోరంకు చెందిన అంకుష్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ(జీపీఏ) హోల్డర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో 2021లో ఎడపల్లికి చెందిన రామకృష్ణ అనే వ్యక్తికి సదరు భూమిని సాగు కోసం కౌలుకు ఇచ్చారు. భూ యజమానులు స్థానికంగా ఉండకపోవడంతో కౌలుదారుడు రామకృష్ణ ఆ భూమిపై కన్నేసీ, ఏలాగైనా తన పేరు మీదికి మార్చుకోవాలని కుట్ర పన్నాడని వారు ఆరోపించారు. ఇందులో భాగంగానే సదరు భూమిని తాను 2005లోనే కొనుగోలు చేసినట్లు నకిలీ పత్రాలు సృష్టించాడని, అప్పటి రెవెన్యూ సిబ్బంది సహాయంతో పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా పొందాడని వివరించారు. ఇటీవల రామకృష్ణ అసలు యజమానుల ప్రతినిధులపై దౌర్జన్యానికి దిగుతుండటంతో ఈ భూదందా వెలుగులోకి వచ్చిందని, దీనిపై ఇప్పటికే రెవెన్యూ అధికారుల కు ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. నకిలీ పత్రాలు సృష్టించి, భూమిని కాజేయాలని చూస్తున్న రామకృష్ణతో పాటు అతనికి అక్రమంగా సహకరించిన అప్పటి రెవెన్యూ అధికారులపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ స్పందించి తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశా రు.

# బిఆర్‌ఎస్ పార్టీ కోసం పోరాడే నాయకులే కావాలి

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**ప్రజాపక్షం/ధర్మపురి :** భారత రాష్ట్ర సమితి పార్టీ కోసం నిలబడి పోరాడే నాయకులే పార్టీకి కావాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. అధికారం కోసమే వచ్చే నాయకులకు పార్టీలో స్థానం ఉండదని స్పష్టం చేశారు.సోమవారం ఎస్‌హెచ్ గార్డెన్‌లో ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు విస్తృత స్థాయి సమావేశం మరియు ఎస్ఐఆర్ ప్రక్రియపై నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,పార్టీ ఎప్పుడూ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ కోసం పని చేసే నాయకులను గుర్తించి ప్రోత్సహిస్తామని తెలిపారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని, వాటికి భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ లీగల్ సెల్‌తో పాటు తాను కూడా అండగా ఉంటానని చెప్పారు. అధికారులు ప్రజల కోసం పనిచేయాలని, కానీ ధర్మపురి నియోజకవర్గంలో కొందరు పోలీసులు కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు.రాబోయే రెండున్నర సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.అధికారం కోసం పార్టీలు మారే నాయకులకు స్థానం ఉండదని,పార్టీ కోసం కష్టపడే వారికి మాత్రమే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరైనందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఇదే సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను వంచించిందని, వరి ధాన్యం కొనుగోళ్లలో కోతలు, జాప్యం వల్ల రైతులు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి మూల విజయ రెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, రమణారావు, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు,మాధవరావు, బిఆర్ఎస్ మండల కన్వీనర్ అయ్యోరి రాజేష్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ,పట్టణ కన్వీనర్ బండారి రంజిత్,వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్ తో కలిసి అదనపు కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూపలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు.అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 104 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు,మున్సిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో సన్మానం



**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మల్లాపూర్ కెడిసిసి బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ గా పనిచేసి బదిలీపై వెళ్తున్న చిలివేరి శ్రీనివాస్ ను, అదేవిధంగా మండల పంచాయతీరాజ్ అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మహేశ్వర్ రెడ్డిని ఆయా కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ప్రవీణ్ తదితరులున్నారు.

# ఇవిఎం గోదాం పరిశీలించిన కలెక్టర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్‌లోని ఇవిఎం గోదాంను కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇవిఎం గోదాం సీల్‌ను గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సిసి కెమెరాలు నిరంతరం పని చేసేలా చూడాలని, ఇవిఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామాగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనులను పక్కాగా జరిపించాలన్నారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు బాలరాజ్, సిబ్బంది సాత్విక్, విజయేందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులున్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలి



**ప్రజాపక్షం/రాయికల్ :** పర్యావరణాన్ని కాపాడేందుకు ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తులను ఉపయోగించాలని గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలని ఆలూరు గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి కోరారు. సోమవారం ఉపాధి హామీ కూలీల వద్దకు సర్పంచ్ మరియు కార్యదర్శి పనులను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మనం నిత్యం భోజనానికి వాడే ప్లాస్టిక్ ప్లేట్స్,గ్లాసులు వాడకం మానేసి ప్రకృతి ద్వారా దొరికే మోదుగ ఆకుల ద్వారా విస్తారాకులు ప్లేట్లుగా తయారు చేసుకొని వాడాలన్నారు. పంచాయతీ కార్యదర్శి రమ్య మాట్లాడుతూ ఇప్పుడు మోదుగ ఆకులు చిగురోచ్చే సమయం లేత ఆకులను వాడి ప్లేట్స్ తయారు చేయండి. మీ అవసరానికి మించి తయారు చేసినట్లయితే వాటిని మార్కెటింగ్ మేము చేయిస్తామని హామీ ఇచ్చారు. విస్తారు ఆకుల ద్వారా ఉపాధి పొందాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఉపాధి కోసం బీడీలు, పోగాకు చుట్టడం ఆరోగ్యానికి హానికరం అని సూచించారు. ఉపాధి హామీ పనుల పర్యవేక్షణలో భాగంగా కార్యదర్శి మాట్లాడుతూ తవ్వకం త్వరగా అయిన వారు ఇక్కడ అడవిలో దొరికే ఆకులతో ప్లేట్స్ కుట్టడం దానిద్వారా కూడా ఆదాయం, ఆరోగ్యం పొందవచ్చన్నారు, రైతులు పంటపొలాలలో వ్యర్థాలని కాల్చి వాతావరణం కాలుష్యం చేయద్దు, తోటలోనే కలియ దున్ని భూసారం పెంచాలని రైతులనుద్దేశించి మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి కోరారు. పసర్పంచ్ చల్ల మహేష్,వార్డు సభ్యులు ఆకుల నర్సారెడ్డి,జీవరత్నం, జ్యోతి, స్వాతి ఫీల్డ్ అసిస్టెంట్ గాజంగి నర్సయ్య ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ప్రసవించిన వరాహం



**ప్రజాపక్షం/ మల్లాపూర్ :** ప్రభుత్వ పాఠశాలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించగా గత 45 రోజులకు పైగా పాఠశాల మూసి ఉండడంతో సోమవారం తెరుచుకోగానే పాఠశాలలోనే వరాహం ప్రసవించి కనిపించింది.ఓ మహిళా ఉపాధ్యాయురాలు గదులను పరిశీలిస్తున్న సమయంలో ఓ పంది ప్రసవించి ఉండడంతో ఒక్కసారిగా భయాందోళనకు గురైంది.అంతేకాకుండా ప్రసవించిన పిల్లలు తరగతిగదులో స్వైర విహారం చేస్తూ తిరుగుతూ ఉండడంతో ఉపాధ్యాయులు ప్రసవించిన పందిని పిల్లలను తరలించి పందుల బెడదను తొలగించాలని కోరుతున్నారు.ఇలా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజలు నివసించే ప్రదేశాల్లో పందులు వీరవిహారం చేస్తుండడంతో కుక్కల బెడద తొలగించినట్లుగానే పందుల బెడద తొలగించాలని గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను బహిరంగంగానే గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## బల్దియాలో ప్రజావాణి

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సూపరింటిండెంట్ ఇంజనీర్ (ఎస్ఇ) రాజ్ కుమార్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందజేసిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిపి రవీందర్ రాడేకర్, డిఎఫ్ఓ శంకర్ లింగం, ఇఇసంజయ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, పన్నుల అధికారి రామకృష్ణ, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, హెచ్ఓ లక్ష్మారెడ్డి, అన్ని వింగ్‌ల అధికారులు,పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి హెల్త్ కేర్ నియామకాలు

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ రూరల్ జిల్లాలోని నర్సంపేట, నెక్కొండ, పర్వతగిరి, సంగెం, ఖానాపూర్ మండలాల్లో సిఎస్‌సి హెల్త్ కేర్ సెంటర్ల ద్వారా ఫ్లోబోటమిస్ట్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఎంఎల్‌టి, డిఎంఎల్‌టి, బిఎస్‌సి ఎంఎల్‌టి, ఎఎన్ఎం, జిఎన్ఎం అర్హతలు కలి గిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.20వేల నుండి రూ.25వేల వరకు వేతనం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా, విద్యార్హత ధృవపత్రాలు, ఆధార్, పాన్, బ్యాంక్ పాస్‌బుక్, ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలని సూచిచారు.

## ఆర్యవైశ్య నేతలకు రాష్ట్రస్థాయి పదవులు

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** తెలంగాణ ఆర్య వైశ్య మహాసభ రాష్ట్రకార్యవర్గంలో జిల్లా నేతలకు కీలక పదవులు దక్కాయి. జిల్లా రీజియన్ చైర్మన్ పడకంటి రవీందర్‌ను రాష్ట్ర అసోసియేట్ కార్యవర్గ సభ్యుడిగా, జిల్లా మొదటి వైస్ ప్రెసిడెంట్ కూరెల్లి పెద్ద ఉపేందర్‌ను ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ వైస్ చైర్మన్‌గా రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ నియమించారు. చింతల్ బస్తీలోని మహాసభ కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు డా. గంగిసెట్టి ప్రమోద్ కుమార్, పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ సేవలకు అన్నెపు రాజేంద్రంకు డాక్టరేట్

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** రుద్రమదేవి సెల్ఫ్‌డిఫెన్స్ అకాడమీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నెపు రాజేంద్రం మార్షల్ ఆర్ట్స్, యువజన సేవలకు గాను ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డుకు ఎంపికయ్యారు.జెఎన్ఎస్ గ్రౌండ్‌లో 23వేల మంది విద్యార్థినులతో సెల్ఫ్ డిఫెన్స్ ప్రదర్శన, జనగామ ధర్మకంచ స్టేడియంలో 13 మంది విద్యార్థినులతో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు. హైదరాబాద్‌లోని పలు కంపెనీల్లో మహిళలకు అవగాహన కల్పించడంతోపాటు ప్రతి ఏటా ఉచిత సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అకాడమీ నేషనల్ చైర్మన్, సినీ హీరో సుమన్, ఫౌండర్ రవిలక్ష్మి, ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ నాయకులకు, వర్ధన్నపేటలోని పుష్పక్ పాఠశాల యాజమాన్యానికి, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్లు పార్టీకి సైనికుడిలా పనిచేయాలి

### మాజీ ఎంఎల్‌సి కొండా మురళి




**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**వరంగల్‌లోని ఎంకె నాయుడు హోటల్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంఎల్‌సి కొండా మురళీధర్‌రావు, అబ్జర్వర్ శంకర్ నాయక్ ఎంఎల్‌సి, కేతూరి వెంకటేష్, షామీర్‌పేట్ రాజేష్‌తో కలిసి బూత్ స్థాయి నాయకులను సర్ ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌సి కొండా మురళీధర్‌రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాత్రమే కాదు ఓటర్ల జాబితా సవరణ జరిగే ప్రతి దశలోనూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందుకే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రతి బిఎల్ఏ, ప్రతి బూత్ అధ్యక్షుడు ఓటు హక్కు పరిరక్షణ కోసం యోధుడిలా పనిచేయాలని కొండా మురళి పిలుపునిచ్చారు.ప్రజల ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని కొండా మురళి పేర్కొన్నారు. బిఎల్ఏలు ఇంటింటికి వెళ్ళి ఓటర్ల జాబితాలను పరిశీలించాలని, కొత్త ఓటర్ల నమోదు, మారిన చిరునామాల సవరణ, తొలగించబడిన పేర్ల గుర్తింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఓటర్ల జాబితానే ఎన్నికలలో విజయానికి తొలి అడుగు బూత్ బలంగా ఉంటేనే పార్టీ బ లంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నా యకులు గోపాల నవీన్ రాజ్, మీసాల ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పోలింగ్ బూత్ ఏజెంట్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## విలేకరుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ

### జిల్లా కలెక్టర్‌కు టియుడబ్ల్యుజెయు వినతి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**గుర్తింపు పొందిన వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు జిల్లాలోని ప్రయివేట్ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్( టియుడబ్ల్యుజెయు) వరంగల్ జిల్లా శాఖ జిల్లా కలెక్టర్‌ను కోరారు. టియుడబ్ల్యుజెయు జిల్లా కన్వీనర్ మిర్జా ఫతేహుల్లా బేగ్ నాయకత్వంలో జర్నలిస్టుల ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంలో ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషిస్తున్నప్పటికీ, జిల్లా స్థాయిలో పనిచేస్తున్న అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెరుగుతున్న విద్యా ఫీజుల కారణంగా తమ పిల్లల చదువుల భారాన్ని భరించడం కష్టంగా మారిందని, అందువలన గుర్తింపు పొందిన జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేట్ పాఠశాలల్లో పూర్తి ఫీజు మినహాయింపు కల్పించాలని కోరారు. ఈ వినతిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సమస్యను సానుకూలంగా పరిశీలిస్తామని, దీనిపై త్వరగానే తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ సానుకూల స్పందనపై జర్నలిస్టు సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ జర్నలిస్టుల పిల్లల విద్యా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన అనుకూల నిర్ణయం తీసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అబ్దుల్ రజాక్ అక్రమ్, మహమ్మద్ ఫాజలుల్ రెహ్మాన్ వాజిద్, మహమ్మద్ రియాజుద్దీన్, మహమ్మద్ నాయబ్ రసూల్, మొహమ్మద్ మోమిన్, మహమ్మద్ ముస్తాబా రాజా ఉర్ రెహ్మాన్, సయ్యద్ సిదిక్, మహమ్మద్ అమీర్ ముదసిర్ నాజ్, షేక్ జావిద్, షేక్ వాహేద్, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభల ద్వారానే పట్టణ సమగ్ర అభివృద్ధి సాధ్యం

### మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్



**ప్రజాపక్షం/నర్సంపేట:**వార్డు సభల ద్వారానే పట్టణ సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు నర్సంపేట పట్టణంలోని 8,17,19, 20 వార్డులలో ఏర్పాటు చేసిన వార్డు సభలకు ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్, కమిషనర్ కాటం భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలకు ఆనాడు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోని వారు మరోసారి దరఖాస్తు చేసుకొనుటకై వార్డు సభల ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు పారిశుధ్యం పట్ల శ్రద్ధ వహించాలని, పట్టణ ప్రజలు తమకు మున్సిపాలిటీ నుండి అందజేసిన డబ్బాలలో తడి, పొడి చెత్త ఇంటి వద్ద వేరు చేసుకుని మున్సిపల్ వాహనాలకు అందజేయాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో కూడా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. నర్సంపేట పట్టణంలోని రోడ్లు, డ్రైనేజీ సమస్యలన్నీ పూర్తి చేసుకుంటూ వస్తున్నామనీ మిగిలి ఉన్న పనులను కూడా పూర్తి చేస్తామని పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్స్ శ్రీరామోజు రోజా రాణి, ఎండి అయూబ్ ఖాన్, ఎలకంటి విజయ్ కుమార్, దొంగల రజిత, అంగన్వాడీ టీచర్స్ నల్లా భారతి, ఎండి గౌసియా,ఆరోపిలు ఉమ, రజిత, వార్డ్ ఆఫీసర్స్ సిద్ధార్థ్, తరుణ్, మున్సిపల్ సిబ్బంది రమేష్, నవీన్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నియమించిన ఏడిఎంసిని తొలగించాలి

### జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ మహిళా విభాగం

**ప్రజాపక్షం/నర్సంపేట:**నర్సంపేట పట్టణ మహిళా సమైక్యలో ప్రభుత్వ పోస్టును నామినేటెడ్ పోస్టులాగా నిబంధనలకు విరుద్ధంగా నియమించిన ఏడిఎంసి నీ వెంటనే రద్దు చేయాలని బిఆర్ఎస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు వాసం కరుణ డిమాండ్ చేశారు. సోమవారం భారత రాష్ట్ర సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సత్య శారద కు కలిసి గ్రీవెన్ సెల్ లో వినతి పత్రం ఇవ్వడం అందించారు. ఈ సందర్భంగా వాసం కరుణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నర్సంపేట పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో ప్రభుత్వ పోస్టు సైతం నోటిఫికేషన్, క్వాలిఫికేషన్ లేని వ్యక్తులకు రాజకీయ నామినేటెడ్ పోస్టులాగా నియమించడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో నర్సంపేట అంతర్భాగం కాదా లేదా ప్రభుత్వ నిబంధనలు, ప్రత్యేక రాజ్యాంగం సపరేట్ గా ఉన్నాయా అని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏడిఎంసిల బదిలీలలో భాగంగా మే 4 నా జనగామ నుండి నర్సంపేట కు బదిలీ అయి వచ్చిన ఏడిఎంసిని జాయిన్ కాకుండా రాజకీయ ఒత్తిడి తెచ్చి వెనక్కి పంపడం వెనుక ఉన్న రహస్యం ఈదేనా అన్నారు. మెప్మా అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోకపోతే న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ 18 వ వార్డు కౌన్సిలర్ దోమ్మటి రమ్య, 14వ వార్డు కౌన్సిలర్ భూస శిరీష, మహిళ నాయకురాలు వడ్లకొండ సరూప తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పరిరక్షణకే బడిబాట

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండల పనికర గ్రామంలో బడి బాట కార్యక్రమాన్ని సర్పంచ్ కోల లక్ష్మణ్, ఉప సర్పంచ్ రవి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి గ్రామ పాఠశాలను బలోపేతం చేయాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. గత ఏడాది విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడంతో ఈసారి ఇంటింటికి వెళ్ళి కనీసం 50 మంది విద్యార్థులను చేర్పించడమే లక్ష్యంగా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తామని, ఒక నెల అవకాశం ఇచ్చి ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థుల మధ్య పోటీ నిర్వహించాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సింగం రాజు, గ్రామ పెద్దలు, పైండ్ల ఐలయ్య, నారబోయిన యాకయ్య, చెరుకు పరమేష్, దూదిపాల బాబు, వల్లాల రఘు, అంగన్‌వాడీ టీచర్ అరుణ, ఆయా రేణుక, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో నిలిచిన అడుగులకు చివరి వీడ్కోలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అన్నారపు వీరన్న(కుమ్మరి వీరన్న) అనారోగ్యంతో మృతి చెందడం స్థానిక రాజకీయ సామాజిక వర్గాల్లో విషాదాన్ని నింపింది. ఆయన పార్థివ దేహానికి టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి, సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పదవుల కంటే ప్రజల మధ్య ఉండడానికి ప్రాధాన్యత ఇచ్చిన వీరన్న మరణం నెక్కొండకు తీరని లోటని పేర్కొన్నారు.

## ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/రాయపర్తి:** ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ జి సంధ్యారాణి అన్నారు. మండలంలోని కొత్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కందికట్ల స్వప్న సంతోష్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ గ్రామాల సమగ్ర పర్యావరణ పరిరక్షణకు, ప్రజల ఆరోగ్య రక్షణకు ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు ఎంతగానో తోడ్పడతాయని, వీటిపై ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న జనాభా లెక్కల ప్రక్రియలో ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా చూడాలని పిలుపునిచ్చారు. పచ్చని పర్యావరణం కోసం ప్రజలు తమ సామాజిక బాధ్యతగా ఇళ్లలోనే తడి, పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ ట్రాక్టరుకు అందించాలని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించి కొత్తూరు గ్రా మాన్ని ఆదర్శవంత మైన స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీకాంత్ రెడ్డి, తహసీల్దారు శ్రీనివాస్, ఇన్‌ఛార్జి ఎంపిడిఓ ప్రకాష్, ఉప సర్పంచ్ చిప్ప శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అస్మా,పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వినతులకు తక్షణ సాయం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జీవనోపాధి కోసం బ్యాటరీ ట్రై సైకిల్ ప్రజావాణిలో విన్నవించిన ఇద్దరు వికలాంగులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తక్షణమే వాటిని మంజూరు చేయించారు. స్టేషన్‌ఘనపూర్ మండలంలోని సముద్రాల గ్రామానికి చెందిన ఈగ పారిజాతం, కొడకండ్ల మండలంలోని నరసింగాపురం గ్రామానికి చెందిన జేడి చంద్రకళ సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో వినతిపత్రాలు అందజేశారు. స్పందించిన కలెక్టర్, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ అర్హతలు పరిశీలించి వెంటనే మంజూరు చేయాలని ఆదేశించారు. అధికారులు అదేరోజు లబ్ధిదారులకు బ్యాటరీ ట్రైసైకిళ్లను అందజేశారు. స్వతంత్రంగా తిరిగే అవకాశం వచ్చిందని జీవనోపాధికి తోడ్పడుతుందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. కలెక్టర్‌తోపాటు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.